విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 26, జనవరి 2024

వివాహ కార్యక్రమానికి హాజరైన సుమన్, బానుచందర్, చరణ్, కోమలి

జూటూరు వారి ఇంట సినీసందడి

విశాలాంధ్ర-యాడికి: యాడికి మండల కేంద్రంలోని సీపీఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ కుమారుడు జూటూరు సర్దార్ లతీఫ్ వివాహ రిసెప్షన్ వేడుకలలో సినీ నటులు సుమన్, బానుచందర్, చరణ్, కోమలి సుహాని పాల్గొన్నారు. సినీ నటుల రాకతో పెళ్లి కుమారుని ఇంటి పరిసరాలు అభిమానులతో కిక్కిరిసిపోయింది. మొదట పాత పోలీస్‌స్టేషన్ సర్కిల్ నుండి జూటూరు వారి ఇంటి వరకు సినీ నటులకు టపాసులు కాల్చి అపూర్వ స్వాగతం పలికారు. శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు, అనంతరం సుమన్ మరియు బానుచందర్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. నటులు మాట్లాడుతూ జూటూరు బ్రదర్స్‌కి, మా సినీ రంగానికి చాలా అనుబంధం ఉందని, మాకు కుల మతాలకు అతీతంగా అభిమానం మేరకు పాల్గొన్నామని తెలిపారు. జూటూరు బ్రదర్స్ సోదరుడు మహబూబ్ బాషా అనారోగ్య కారణాల వలన రెండు రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు, అనంతరం అభిమానులు సినీ నటులతో సెల్ఫీలు తీసుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ చంద్రశేఖర్, రైటర్ శ్రీనివాసులు, సినీ ఆర్టిస్ట్ ఖుషి, జూటూరు బ్రదర్స్ మహమ్మద్ రఫీ, రజాక్ ఆయిల్ మిల్ ప్రొప్రైటర్ అబ్దుల్ రజాక్, బషీర్, ఇస్మాయిల్, హనీఫ్,అమిర్ భాష, మహబూబ్ రబ్బాని, ఫిరోజ్, అర్షద్ పాల్గొన్నారు.

- వైసీపీ నాయకుడిపై చర్యలు తీసుకోవాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

మైనార్టీల భూమిని దర్గాగా కబ్జా చేశారు..

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: శింగనమల మండలం ఆకులేడు గ్రామానికి సంబంధించిన 12.47 ఎకరాల కన్నముక్కల దస్తగిరి భూమిని బినామీ పేర్లతో వైకాపా ఎమ్మెల్యే అనుచరుడు వడ్డే వేణు కబ్జా చేశారని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ వద్ద బాధితుడు కనుముక్కల దస్తగిరి న్యాయం కోసం స్థానిక కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించడంతో సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణస్వామి, మల్లికార్జున, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షుడు జి.చిరంజీవి మద్దతు పలికారు. జాఫర్ మాట్లాడుతూ.. కలెక్టరేట్ ఆఫీస్ గేటు దగ్గర బ్యానర్లు పెట్టుకొని గత మూడు రోజుల నుంచి నిరసన వ్యక్తం చేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం దుర్మార్గపు చర్య అన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో ఎక్కడ చూసినా మైనార్టీలపైన బడుగు, బలహీన వర్గాల పైన వైసీపీ నాయకుల దాడులు, అలాగే భూకబ్జాలు చేస్తూ పేద ప్రజ లకు అన్యాయం చేస్తున్నదని దుయ్యబట్టారు. బాధితుడికి న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్య దర్శులు నారాయణ స్వామి, మల్లికార్జున, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షుడు జి.చిరంజీవి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్ కుమార్ సంతోష్ కుమార్ నగర కార్యదర్శి మోహన్‌బాబు పాల్గొన్నారు.

29న వాయిస్ ఆఫ్ యంగ్ ఇండియా

సదస్సు జయప్రదం చేయండి

▸ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్ బాబు

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : ఈనెల 29న జరగబోయే సదస్సుకు సంబంధించి అనంతపురం నీలం రాజ శేఖర్‌రెడ్డి సీపీఐ కార్యాలయంలో గురువారం ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్ బాబు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ గోడ పత్రికలు విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ భారతావని ఆవిర్భావం నుండి నేటి వరకు దేశం ఎదుర్కొంటున్న సమస్య ల్లో అతి ప్రధాన సమస్యలు 'పేదరికం' నిరుద్యోగం. నిరుద్యోగ నిర్మూలన ఎన్నికల్లో రాజకీయ నినాదంగానే మిగిలిపోయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న 12 కోట్ల 8 లక్షల ఉద్యోగాలు భర్తీ కై, కేంద్రం, నిరుద్యోగ వ్యతిరేఖ విధానాపై యువతను చైతన్యం చేసి, విద్య, వైద్యం, ఉపాధి హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేఖంగా పోరాటాలకు సిద్ధమై హక్కులను కాపాడుకోవడం కోసం వాయిస్ ఆఫ్ యంగ్ ఇండియా సదస్సు నిర్వహించ నున్నామని, యువత, నిరుద్యోగులు తరాలిరావాలని కోరారు. కార్యక్రమంలో అనంతపురం జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రమణయ్య, కుల్లాయిస్వామి, నగర ప్రధాన కార్యదర్శి మోహన్ కృష్ణ, రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి ధనుంజయ్, ఏఐఎస్ఎఫ్ నగర ఆఫీస్ బేరర్స్ శ్రీకాంత్, షకీల్ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఉమా మహేష్, వంశి, మంజు పాల్గొన్నారు.

శబాష్... బద్దే నాయక్...

▸ పుట్టిన ఊరు కోసం సొంత నిధులతో రహదారి మరమ్మత్తులు..

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్ : కళ్యాణదుర్గం నియోజక వర్గంలో ఓ మారుమూల ప్రాంతం వెంకటంపల్లి. ఆ గ్రామంలో పేదింటిలో ఓ విద్యాకుసుమం విరబూసింది. ఉపాధ్యాయ వృత్తిలో రాణిస్తున్న ఉపాధ్యాయుడు బద్దే నాయక్. ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించేవారు. పుట్టిన ఊరు కోసం ఏదైనా చేయాలన్న తపన... ఆనాడు తాను చదివేటప్పుడు పడ్డ ఇబ్బందులు మరో విద్యార్థి పడకూడదు అని తలంచాడు. విద్యార్థులకు ఆర్థిక సాయం, పేదవారికి వైద్యానికి చేయూత అందిస్తూ ముందుకు సాగుతున్నారు ఈ క్రమంలో స్వగ్రామానికి వెళ్లే దారంతా గుంతలమయం కావడంతో తల్లడిల్లిపోయారు. ఇప్పటికే గ్రామస్తుల కోరిక మేరకు మినరల్ వాటర్ ప్లాంట్ వేయగా.. దురదకుంట గ్రామం నుండి వెంకటంపల్లి గ్రామం వరకు దాదాపు 3కిలోమీటర్లు గుంతలు.. ఉన్న రోడ్డుపై సొంత నిధులతో మట్టి వేయించి రోడ్డు మరమ్మత్తులు చేయించారు. దీంతో గ్రామస్తులు శబాష్ బద్దే నాయక్... శబాష్ అంటూ ప్రశంసిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

జాతీయ స్థాయి పారా అథ్లెటిక్స్‌కు ఎస్పీ ఘన సన్మానం

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: గోవా వేదికగా ఈనెల 9 నుంచి 13వ తేదీ వరకు 22 వ జాతీయ స్థాయి పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2024 నిర్వహించారు. పోటీలలో అనంతపురం జిల్లా నుండీ నలుగురు క్రీడాకారులు పాల్గొన్నారు... ఒకటి బంగారు, రెండు సిల్వర్ పతకాలు జిల్లాకు దక్కాయి. జిల్లాకు చెందిన సాకే బాబుకు ఎఫ్ 56 షాట్ పుట్‌లో బంగారు పతకం... నీలం పల్లవి, నీలం సంజీవరెడ్డి చెరో సిల్వర్ పతకాలు దక్కించుకున్నారు. పతకాలు సాధించిన ఈ ముగ్గుర్ని ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ డీపీఓలోని తన ఛాంబర్లో సత్కరించి పతకాలను మెడలో వేశారు. కార్యక్రమంలో నాగరాజు, శ్రీనివాసులు, సాప్ కోచ్ మంజుల పాల్గొన్నారు.

ఓటు ఒక వజ్రాయుధం..

- నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి
- 18 ఏళ్ల యువత తప్పనిసరిగా ఓటుకోసం నమోదు చేసుకోవాలి : కలెక్టర్ ఎం.గౌతమి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ప్రజాస్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధమని, ప్రతిఒక్కరూ నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించు కోవాలని కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో నిర్వహించిన 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో కలెక్టర్ ఎం.గౌతమి, నగరపాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, డిఆర్ఓ గాయత్రీ దేవి, అనంతపురం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 1, 2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారికి ఈ సంవత్సరం జరగబోయే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వినియోగానికి హక్కు కల్పించడం జరిగిందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలన్నారు. ఇందుకోసం స్పెషల్ క్యాంపెయిన్ పెట్టి ఓటును నమోదు చేయాలని, స్వీప్ యాక్టివిటీలలో భాగంగా ఓటు హక్కు నమోదు చేపట్టామని, అవగాహన కల్పించామన్నారు. ఈవీఎంల ఉపయోగంపై కూడా విస్తృతంగా అవగాహన కల్పించామని తెలిపారు. ఎన్నికల రోజు ఖచ్చితంగా పోలింగ్ కేంద్రానికి వచ్చి నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. మొదటిసారి ఓటర్లుగా నమోదు చేసుకున్న విద్యార్థులకు ఎపిక్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓలు గ్రంధి వెంకటేష్, రాణి సుస్మిత, ఈఆర్ఓలు సుధారాణి, వెంకటేశ్వర్లు, వరప్రసాద్, కరుణకుమారి, వెంకటనారాయణమ్మ, ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి, తహసీల్దార్‌లు బాలకిషన్, హరికుమార్, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ భాస్కర్ పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న పోలీసు అధికారులు

పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో పోలీసు అధికారులు, సిబ్బందిచేత "ఓటర్ల ప్రతిజ్ఞ" చేయించారు. భారత పౌరులమయిన మేము ప్రజా స్వామ్యంపై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామని...మతం, జాతి, కులం, వర్గ, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ఎన్నికలలో నిర్భయంగా ఓటు వేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్ విజయభాస్కర్ రెడ్డి, ఎ.హనుమంతు, కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు, పలువురు సి.ఐలు, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది, జిల్లా పోలీసు అధికారుల సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాల్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న తహసీల్దార్.. సిబ్బంది

ఓటే ప్రజాస్వామ్యానికి ప్రాణం

విశాలాంధ్ర-బొమ్మనహాల్: భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ కల్పించిన ఓటుహక్కు వజ్రా యుధంతో సమానమని తహశీల్దార్ శ్రీనివాసులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు పూర్తి చేసుకొన్న ప్రతి యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్వే డిటి సుజాత ,రెవిన్యూ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, వీఆర్ఓ సుజాత, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-జెఎన్‌టి యుఏ: ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు వజ్రాయుధం అని ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపల్ సి. జయచంద్ర రెడ్డి పేర్కొన్నారు. కళాశాలలో ఓటు హక్కు పై ప్రిన్సిపల్ విద్యార్థులకు అవగాహన కల్పించి విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

విశాలాంధ్ర-పామిడి : ఓటు హక్కును వినియోగించుకుందాం ఆదర్శవంతమైన ప్రజాస్వామ్య వ్యవస్థను తీర్చిదిద్దుకుందామని పామిడి తహసిల్దార్ సునీత బాయ్ అన్నారు. పామిడి పట్టణ పరిధిలోని అంబేద్కర్ సర్కిల్ నందు మానవ హారంగా ఏర్పడ్డారు. తహసీల్దార్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో మాత్రమే బావ స్వేచ్ఛకు అవకాశం ఉంటుందన్నారు.

రాయల్ ఎన్‌ఫీల్డు కంపెనీలో 42 మందికి ఉద్యోగాలు ..

- పాలిటెక్నిక్ విద్యార్థులకు వరించిన అదృష్టం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ ప్రభుత్వం పాలిటెక్నిక్ కళాశాలలో మూడో సంవత్సరం డీఈఈ చదివిన 42 మంది విద్యార్థులు రాయల్ ఎన్‌ఫీల్డు అకాడమీ ఫర్ టెక్నికల్ స్కిల్ సంస్థ నిర్వహించిన ఇంటర్వ్యూలలో అత్యంత ప్రతిభ కనబరిచి ఉపాధి అవకాశాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ ఆశ్రఫ్ అలీ, ట్రిబుల్ ఈ శాఖ అధిపతి వై.సురేష్ బాబు తెలిపారు. ఇందులో ఉపాధ్యాయ బృందం సహకారం ఎంతో ఉందన్నారు. 42 మంది విద్యార్థులకు నెలకు 17,300 జీతం, రవాణా సౌకర్యం వార్షిక బోనసులు అందజేస్తారని తెలిపారు. ఉరవకొండ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులు అత్యంత ప్రతిభ కలిగి ఉన్నారని రాయల్ ఎన్ఫీల్డ్ మొబిలైజేషన్ అధికారి కె విక్టర్ దేవ్ తెలిపారు.

మాటనెరవేర్చిన ఘనత సీఎంది..

- మంత్రిగా ఉన్నా వారు చేసిందేమీ లేదు..
- వైఎస్ఆర్ ఆసరా వారోత్సవాల్లో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి

విశాలాంధ్ర-రాప్తాడు: ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు బకాయిలు చెల్లించిన గొప్ప వ్యక్తి సీఎం జగన్ అని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కొనియాడారు. గురువారం చెన్నేకొత్తపల్లి, నాగసముద్రం, కుంటిమద్ది, గంతిమర్రి, పోల్లేపల్లి గ్రామాల్లో గురువారం డ్వాక్రా మహిళలతో ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆసరా వారోత్సవాల్లో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు సంపూర్ణ రుణమాఫీ చెప్పి మోసం చేశారన్నారు. జగన్ సీఎం అయిన వెంటనే నాలుగేళ్లుగా వైయస్సార్ పథకంలో భాగంగా బకాయి మొత్తాన్ని చెల్లిస్తున్నాడన్నారు. వైసీపీ ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందన్నారు. గతంలో పరిటాల సునితమ్మ వద్దకో, ఎల్.నారాయణచౌదరి వద్దకో వెళ్లాల్సిన పనిలేకుండా మీ ఇంటివద్దకు వస్తున్న వలంటీర్లకు ఆధార్, రేషన్‌కార్డు జిరాక్స్, ఫొటోలు ఇస్తే చాలు పథకాలు వస్తున్నాయన్నారు. 30 ఏళ్లుగా పరిటాల కుటుంబం పాలించినా పేరూరు డ్యాంకు నీళ్లు తీసుకురాలేకపోయారని.. దాన్ని తాను నిరూపించానన్నారు. వారు చేసిన అభివృద్ధి శూన్యం కాగా.. గ్రామాల్లో వర్గాలు, తగువులు పెట్టారన్నారు. ఈరోజు ప్రశాంతంగా ఉందంటే అభివృద్ధి, సంక్షేమం తప్ప ఇతర సమస్యలేవీ లేవు. వచ్చే ఎన్నికల్లో టిడిపి వచ్చే పరిస్థితి లేదన్నారు. మంచి చేసిన వాళ్లకు ప్రజలు కీడు చేయరని.. జగన్ చేసిన మంచిని గుర్తుపెట్టుకోవాలన్నారు. అనంతరం కుంటిమద్ది గ్రామంలో 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించారు. అదేవిధంగా శుక్రవారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా గంతిమర్రి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పెన్నులు, అట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీలు ఎంపీపీలు ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బహుళ జాతి కంపెనీలకు ఎంపికైన ప్రభుత్వ పాలిటెక్నికల్ విద్యార్థులు

విశాలాంధ్ర-జెఎన్‌టియుఏ: ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో బహుళ జాతి కంపెనీలు హీరో మోటోకార్ప్, రాయల్ ఎన్ఫీల్డ్ కంపెనీలకు 120 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ సి.జయచంద్ర రెడ్డి పేర్కొన్నారు. టెలిఫోన్ ఇంటర్వ్యూలో గీతాంజలి, రంజిత్ ఎలక్ట్రికల్ విభాగంలో 3.65 లక్షలతో వార్షిక వేతనం, రాయల్ ఎన్ఫీల్డ్ చెన్నై ప్రాంగణ నియామకల్లో వార్షిక వేతనం 2.40 లక్షల వేతనంతో 180 మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందారని తెలిపారు. నియా మకాల పత్రాలను ప్రిన్సిపల్, కంపెనీ ప్రతినిధులు అరుణ్ కుమార్, కె.విక్టోర్ దేవా, మల్లికార్జున్ రావు విద్యార్థులకు అందజేశారు.

వ్యాపారి నిజాయితీ.. డీఎస్పీ అభినందన

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అనంతపురంలోని హౌసింగ్ బోర్డుకు చెందిన రామచంద్రుడు గురువారం హౌసింగ్ బోర్డు స్టేట్ బ్యాంకుకు వెళ్లి అకౌంట్లో కొంత డబ్బు జమచేశాడు. అనంతరం స్థానిక డీమార్ట్ సమీపంలోని వెంచర్‌కు ద్విచక్ర వాహనంపై వెళ్లాడు. మూడు తులాల బంగారు ఆభరణాలున్న బ్యాగును సదరు ద్విచక్ర వాహనానికి తగిలించికెళ్లాడు. మార్గమధ్యలో సదరు బ్యాగు కిందకు పడిపోయింది. ఇదేమి గమనించకుండా రామచంద్రుడు ఇంటికి వెళ్లాడు. అటుగా వెళ్తున్న పండ్ల వ్యాపారి మహమ్మద్ వలీకి (అజాద్‌నగర్) ఆ బ్యాగు దొరికింది. ఆ బ్యాగు ఎవరిదనేది తేలకపోవ దంతో ఇంటికి తీసికెళ్లాడు. అందులో పరిశీలించగా బంగారు చైన్, కమ్మలు (ముదు తులాలు) ఉన్నట్లు గుర్తించాడు. బ్యాగులో ఉన్న బ్యాంకు పాసుబుక్ ఆధారంగా రామచంద్రుడికి సంబంధించి నదని కనుగొన్నారు. 4వ పట్టణ పోలీసు స్టేషన్ ఎస్సై నాగమధును సంప్రదించి బాధితుణ్ణి రప్పించి సదరు బ్యాగును అందజేశారు. మహమ్మద్ వలీ నిజాయితీని మెచ్చుకుని రామచంద్రుడు ఔదార్యంగా రూ.5 వేలు ఇచ్చాడు. డీఎస్పీ జి.ప్రసాదరెడ్డి మహమ్మద్ వలీని అభినందించారు.

పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జేసీ

విశాలాంధ్ర-బెలుగుప్ప: మండలంలో పలు పోలింగ్ కేంద్రాలను జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ తనిఖీ చేశారు. గురువారం బెలుగుప్ప మండలంలోని కాలువపల్లి, దిద్దేకుంట, కోనంపల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రాలైన 212, 213, 214, 215, 220, 221లను, జీడిపల్లి, అంకపల్లి, రామసాగరం, తగ్గుపర్తి, బెలుగుప్ప,బెలుగుప్ప తాండాలో 199, 198, 197, 196, 195, 194, 193, 191, 192, 185, 186, 187,188,190లను, యర్రగుడి, ఆవులెన్న, వెంకటాద్రి, శిర్పి, హనుమిరెడ్డిపల్లి గ్రామాల్లోని 200, 201, 208, 209, 222 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. వసతుల కల్పనపై ఆరా తీశారు.

కరువు రైతులను ఆదుకోవడంలో విఫలం

విశాలాంధ్ర-తాడిపత్రి: కరువు రైతులను ఆదుకోవడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని సీపీఐ జిల్ల కార్యదర్శి సి.జాఫర్ విమర్శించారు. గురువారం సీపీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లా క్షామపీడిత ప్రాంతం, 25 మండలాలు కరువు మండలాలుగా ప్రకటించారు. కానీ సహాయ చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.. రైతు కూలీలు వలసలు వెళ్తుంటే వాళ్లను ఆపే పరిస్థితిలో ప్రభుత్వం లేదు. ఆర్‌బికే కేంద్రం ద్వారా రైతులను ఏ రకంగా ఆదుకుంటున్నారో చెప్పాలి. రైతులకు పెట్టుబడి సహాయం చేయాలి, మీరు స్తున్నది కేవలం రూ.7,500/- ఎకరం వేరుశనగ పంట వేస్తే దాదాపు రూ.30వేలు అవుతుంది. జిల్లాలో కొన్ని మండలాలలో రైతు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇదే నా రైతు ప్రభుత్వం అన్నారు. అందుకే రైతులను అన్ని రకాలుగా ఆదుకోవాలని లేకుంటే పెద్దఎత్తున ఉద్యమాలను నడుపుతామని హెచ్చరంచారు. కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టి. రంగయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు చిరంజీవిలు రైతు సంఘం నాయకులు నారాయణరెడ్డి మండల కార్యదర్శి నాగ రంగయ్య పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాల్లో వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలి..

విశాలాంధ్ర-శింగనమల: మండల వ్యాప్తంగా ఉన్న రైతు సోదరులు రైతు భరోసా కేంద్రాలలో సాగు చేసిన పంటల వివరాలను విక్రయించేందుకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ తెలిపారు. కందులు, పత్తి, జొన్నలు, గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర కందులు ఒక క్వింటాల్ ధర 9730, పత్తి ఒక క్వింటాల్ ధర 7020, జొన్నలు క్వింటాల్ ధర 3225, ధరగా నిర్ణయించామని తెలిపారు.

తాడిపత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని నెహ్రూ పార్కు వద్ద సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిలుగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్, సిపిఐ సీనియర్ నాయకుడు పెద్దవడుగూరు సూర్య నారాయణ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సహకరించిన కంటి వైద్యులు డాక్టర్. పి.గోపాల్, షఫీవుల్లాకి సీపీఐ పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు. మానవుని అవయవాల్లో ప్రధానమైన కంటిచూపు సామాజిక ఉచిత ఆపరేషన్లు ఏర్పాటు, సీపీఐ పోరాటాలు చేయడంలో సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ ముందున్నాడన్నారు. ఈ కంటి వైద్య శిబిరం వల్ల పేద ప్రజలు ఖరీదైన వైద్యాన్ని కూడా ఉచితంగా పొందుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్య వర్గ సభ్యులు డి. పెద్దయ్య, రిటైర్డ్ ఎస్సై శ్రీరాములు, పట్టణ సహాయ కార్యదర్శి, శ్రీరాములు, రజక వృత్తిదారుల సమైక్య సంఘం పట్టణ కార్యదర్శి సాలవేముల సూరి పాల్గొన్నారు.

అట్టహాసంగా ఆడుదాం-ఆంధ్ర క్రీడలు

- ప్రారంభించిన జడ్పీ సీఈవో

విశాలాంధ్ర-ఉరవకొండ: ఆడుదాం- ఆంధ్ర ఉరవకొండ నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను స్థానిక ప్రభుత్వ హైస్కూల్ క్రీడా మైదానంలో గురువారం జడ్పీ సీఈవో నిదియా దేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని క్రీడాకారులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉరవకొండ ఎంపీపీ నరసింహులు, జడ్పిటిసి సభ్యులు ఏసి పార్వతమ్మ, ఎంపీడీవో అమృతరాజు, వీరితో పాటు క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శింగనమల నూతన సీఐగా శ్రీధర్

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల మండలం పోలీస్‌స్టేషన్‌కు నూతన సిఐగా వి.శ్రీధర్ బాధ్యతల స్వీకరించారు, కర్నూల్‌లో సిఐగా విధులు నిర్వహిస్తున్న వి.శ్రీధర్‌ను ఎస్పీ ఆదేశాల మేరకు శింగనమల పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు, ఇక్కడ సీఐగా విధులు నిర్వహిస్తున్న సీఐ అస్రార్ భాషను తిరుపతికి బదిలీ చేశారు, మండలంలో ఎన్ని కలు సమీపిస్తున్న తరుణంలో ఎలాంటి గొడవలు గానీ, మందు, గుట్కా, మట్కా, గ్రామాల్లో గొడవలు, తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన అలాంటివారిపై చట్టపర మైన కఠిన చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు.

సమాజ సేవలో భాగస్వామ్యం కావాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: సమాజ సేవలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని ఉరవకొండ మహాత్మ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బసవరాజు అన్నారు. గురువారం మహాత్మా, కళాశాలకు చెందిన డిగ్రీ, ఇంటర్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు లత్తావరం, లత్తవరం తండా గ్రామాల్లో స్పెషల్ క్యాంప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బసవరాజు మాట్లాడుతూ విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలను విద్య,వైద్యం, పారిశుద్ధ్యం, పర్యావరణ, శ్రమదానం తదితర అంశాల్లో చైతన్యం చేయాలన్నారు. జనవరి 25 నుంచి 31 వరకు నిర్వహించే ఈ స్పెషల్ క్యాంపులో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. సర్పంచ్ అన్నపూర్ణ, ఇంటర్ కళాశాల ప్రిన్సిపల్ హనుమన్న, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సత్యనారాయణ,సంపత్, సీనియర్ అధ్యాపకులు సంపత్‌కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

కురుగుంట గ్రామంలో...

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: కురుగుంట గ్రామంలో ఆర్ట్స్ కళాశాల అనంతపురం ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో ప్రగతి పదం ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీల సహకారంతో నిర్వహించిన స్పెషల్ క్యాంప్ ముఖ్య అతిథులుగా నగర డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఎసిఆర్ .దివాకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ శశాంక్ మౌళి, కురుగుంట యస్ సి వెల్ఫేర్ ప్రిన్సిపల్ ఉదయశ్రీ , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ విష్ణు ప్రియ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి స్వామి వివేకానంద చిత్రపటానికి పూల మాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు సమాజ హితం కోసం పాటుపడాలని తెలిపారు. స్వచ్ భారత్, హెచ్ఐవి ఎయిడ్స్, ఇంకుడు గుంతలు, పరిసరాల పరిశుభ్రత, రక్తదానం, బాల్య వివాహాలు, ఓటింగ్ సరళి, మహిళల చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 26, జనవరి 2024

విద్యుత్ సమస్యను తక్షణమే పరిష్కరించండి

- కళ్ల ముందే పంటలు ఎండిపోతున్నాయి..
- ముదిగుబ్బలో రోడ్డెక్కిన రైతులు ..
- సీపీఐ నాయకులతో కలసి రాస్తారోకో

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ముదిగుబ్బ మండల ముక్తాపురం పంచాయతీకి చెందిన పలు గ్రామాల రైతన్నలు తాము ఎదుర్కొంటున్న తీవ్ర విద్యుత్ సమస్యను తక్షణమే పరిష్కరించి, పంటలు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ముదిగుబ్బలో పెద్దఎత్తున రాస్తారోకో చేపట్టారు. సీపీఐ మండల కార్యదర్శి చల్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో నాలాయకుంటపల్లి, యాకర్లకుంట పల్లి, నల్ల చెర్లోపల్లి ,ముక్తాపురం, ముక్తాపురం తాండ, తదితర గ్రామాలకు చెందిన రైతులు నాలుగు రోడ్ల కూడలిలో జాతీయ రహదారిలో బైఠాయించి అరగంట పాటు వాహనాలను నిలిపివేశారు. సీపీఐ నాయకులు చల్లా శ్రీనివాసులు మాట్లాడుతూ ముక్తాపురం పంచాయతీలోని ఐదు గ్రామాలకు చెందిన సుమారు 150 మంది రైతులు దాదాపు 500 ఎకరాలలో ఈ రబీ సీజన్లో వేరుశనగ అనప, కూరగాయలు పండ్లతోటలను సాగు చేశారని, నెల రోజుల నుంచి రోజు రెండు మూడు గంటలు మాత్రమే కరెంట్ సరఫరా అవుతోందని, దీనికి తోడులో ఓల్టేజీ కూడా అధికంగా ఉండడంతో కరెంటు సరఫరాలో తరచూ అంతరాయం ఏర్పడుతూ, పంటలకు సకాలంలో నీరందక కళ్ళ ముందే ఎండిపోతున్నాయని పదేపదే అధికారులకు విన్నవించుకున్నా స్పందన లేదన్నారు. రాళ్ల అనంతపురం విద్యుత్ ఫీడర్ సమీపంలోనే ధర్మవరం ఎమ్మెల్యేకు చెందిన కంకర ఫ్యాక్టరీ కూడా ఉండడంతో దానిద్వారా తరచూ లోవోల్టేజీ ఏర్పడు తోందని ధ్వజమెత్తారు. చర్యలు తీసుకోకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి తిప్పయ్య, పార్టీ స్థానిక నాయకులు గోనుగుంట్ల అమర్నాథ్, ఆదెబ్బ, లింగప్ప, వెంకటనారా యణ, కొండయ్య, టీడీపీ నాయకులు సర్పంచ్ హరినాథ్ చౌదరి, అమరా చౌదరి, అమిలినేని రామంజి, చిన్న పుల్లప్ప పాల్గొన్నారు.

వైసీపీ అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

విశాలాంధ్ర-పుట్టపర్తి : వైసీపీ ప్రభుత్వం నాయకులు చేస్తున్న అరాచకాలు దౌర్జన్యాలు గురించి ప్రజలకు విస్తృతంగా చేరవేయాలని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. గురువారం టిడిపి కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణకు సంబంధించి సిబ్బంది మాట్లాడుతూ సాంకేతిక విధానం పార్టీ ప్రతిష్టకు ఏ విధంగా ఉపయోగపడుతుందో తెలియజేశారు. టిడిపి యాప్ లను ఉపయోగించి ఎలాంటి చిన్న సమస్యలైనా త్వరితగతిన పార్టీలోని అగ్ర నాయకులకు చేరే విధంగా ఉపయోగపడుతుందన్నారు. సామాన్య ప్రజలు కార్యకర్తలు నాయకులు సమస్యలను మెసేజ్ రూపంలో ఆడియో మరియు వీడియో రూపంలో షేర్ చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. పార్టీ ప్రతిష్టకు కృషి చేయాలని మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు ఈ సాంకేతిక విధానాన్ని ఉపయోగించుకోవాలన్నారు. మాజీ మంత్రి పల్లె మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంలో చంద్రబాబుకు మించిన నాయకుడు దేశంలో ఏ ఒక్కరూ లేరని అదే ఆసక్తితో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో వివిధ యాకులను ప్రవేశపెట్టి పార్టీ కార్యకర్తలను వారిలో ఉత్సాహాన్ని నింపి పార్టీని ముందుకు నడిపిస్తున్నారన్నారు. ఇంటిగ్రేటెడ్ శిక్షణ ద్వారా అనేక ఫలితాలు పొందబోతున్నామని ప్రతి ఒక్కరు సోషల్ మీడియా వేదికగా వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లాలన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగిన పార్టీ విజయంలో కీలకపాత్ర పోషించేది కార్యకర్తలే అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఎస్ పార్లమెంట్ కోఆర్డినేటర్ మనోహర్ నాయుడు, పోల్ మేనేజ్మెంట్ పార్లమెంట్ కోఆర్డినేటర్ వెంకటరమణ, ఐ టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు రామాంజనేయులు, పార్టీ పరిశీలకులు బచ్చలి పుల్లయ్య, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, నాయకులు మహమ్మద్ రఫీ, పుల్లప్ప, దయ్యాల ఉమాపతి, ఆరు మండలాల నుంచి పలువురు నాయకులు పాల్గొన్నారు.

బీసీలపై జగన్ కపట ప్రేమ

- టీడీపీ జిల్లా అధ్యక్షుడు బికె పార్థసారథి

విశాలాంధ్ర-పరిగి: బీసీలపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కపట ప్రేమను చూపిస్తున్నాడని టీడీపీ జిల్లా అధ్యక్షుడు బికె పార్థసారథి పేర్కొన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్, టీడీపీ అధ్యక్షులు అచ్చం నాయుడు ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని బీరలింగేశ్వర స్వామి ఆలయంలో జయహెూ బీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీలను అన్ని విధాలుగా ఆదుకుంటే, ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులే బీసీలపై హత్యలు, దాడులకు తెగబడ్డారని అన్నారు. బీసీలను అవమానం పాలు చేస్తున్నారని తెలిపారు. త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల్లో నియోజకవర్గంలో బీసీల జనాభా ఎక్కువగా ఉంది.. బీసీలంతా ఐకమై జగన్మోహన్ రెడ్డి లాంటి దుర్మార్గుడిని ఇంటికి పంపించకపోతే భవిష్యత్తు కష్టం అన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబికనారా యణ, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు.

జగనన్న కాలనీకి త్రాగునీటి సౌకర్యం

విశాలాంధ్ర-అమడగూరు: పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ప్రత్యేక చొరవతో మండల కేంద్రంలో దాదాపు 110 మంది ఇల్లు లేని నిరుపేదలకు నూతనంగా పట్టాల మంజూరు చేసి వారికి సొంతింటి కల నెరవేర్చారు. నేడు వారి ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. జగనన్న కాలనీలో మౌలిక సదుపాల సదుపాయాలైన తాగునీరు, విద్యుత్తు, రహదారులు ఏర్పాటుకు ఎంపీపీ గజ్జల ప్రసాద్ రెడ్డి ఎంపీపీ నిధుల ద్వారా దాదాపు ఏడు లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడంతో, నెల క్రితం తాగునీటి బోరు వేశారు. ఆ నీరు కాలనీకి సరి పడడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. నూతన బోర్‌లో గురువారం రూ.2లక్షలు వెచ్చించి మోటర్ ఏర్పాటు చేయడంతో జగనన్న కాలనీలో త్రాగునీటి సమస్య తీరిందని కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేసి, శ్రీధర్ రెడ్డికి, ఎంపీపీ గజ్జల ప్రసాద్ రెడ్డికి, ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో మునెప్ప, ఆర్డబ్ల్యూఎస్ జేఈ అనిల్, ఎంపీటీసీ పెద్దపయ్య, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ ఆదినారాయణ, కాలనీవాసులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడమే కర్తవ్యం..

విశాలాంధ్ర-ధర్మవరం: నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడమే నా ప్రధమ కర్తవ్యమని, నాలుగేళ్లుగా నియోజక వర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సహాయ సహకారాలు మరువలేదని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామి రెడ్డి పేర్కొన్నారు. పోతుకుంట రోడ్డు దుర్గా నగర్‌లో గల ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పూజలు నిర్వహించి, తదుపరి ఆసుపత్రి గదులను ప్రారంభించారు. పూజలు నిర్వహించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ గిరిజ, జిల్లా కోఆర్డినేటర్ డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ అనంతపురం-పాల్ రవికుమార్, జిల్లా కోఆర్డినేటర్ డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సత్యసాయి జిల్లా-తిపేంద్ర నాయక్ హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేపట్టని అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టారన్నారు. కోట్ల వ్యయంతో ఈ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని ప్రారంభించడం ధర్మవరం చుట్టు పక్కల ప్రజలకు ఇది ఒక వరం అన్నారు. గుడ్ మార్నింగ్ పేరిట నేను ప్రజల సమస్యలు పరిష్కరిస్తుంటే కొందరు ప్రతిపక్షాలు, కొన్ని దినపత్రికలు నాపైన బురద చల్లడం సరైన పద్ధతి కాదన్నారు. కబ్జాలు దందాలు చేస్తున్నట్లు సరియైన ఆధారాలు చూపించినప్పుడే తాను సమాధానం ఇవ్వగలరని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి., భర్త కాచర్ల అంజి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ నజీర్, మున్సిపల్ వైస్ చైర్మన్లు వేములవాడ జయరాం రెడ్డి, శంషాద్ బేగం, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, షమీం, కరీం,రామకృష్ణ పాల్గొన్నారు.

విశాలాంధ్ర నూతన డైరీ ఆవిష్కరణ..

విశాలాంధ్ర, విశాలాంధ్ర బ్యూరో : విశాలాంధ్ర 2024 నూతన డైరీని శ్రీ సత్య జిల్లా సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ మాధవరెడ్డి విశాలాంధ్ర బ్యూరో చీఫ్ జయ నందనరెడ్డి తో కలసి గురువారం ఆవిష్కరించారు. ఎస్పీ మాట్లాడుతూ 72 సంవత్సరాలుగా విశాలాంధ్ర పత్రిక ప్రజల పక్షాన నిలిచి అవినీతి అక్రమాలు, ప్రజా వ్యతిరేక పాల నపై సుదీర్ఘ పోరాటాలు చేస్తూ మన్ననలు పొందుతున్నదని కొనియాడారు. నిజాలను నిర్భయంగా రాస్తున్నదని గుర్తు చేశారు.

విశాలాంధ్ర-హిందూపురం : హిందూపురంలో తహసీల్దార్ డి.సర్వలత 2024 నూతన విశాలాంధ్ర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ప్రజా పక్షపాతిగా విశాలాంధ్ర నిలిచిందని తహసీల్దార్ కొనియాడారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బి.అమరేంద్ర, వీఆర్వోలు రాజేంద్ర, రామ్మోహన్, సుదర్శన్, మోహన్, హిందూపురం విశాలాంధ్ర ఇంచార్జి ఆర్.రంగనాథ్ పాల్గొన్నారు.

పౌర్ణమి గరుడసేవ సమాజహితం కోసమే..

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రతినెలా నిర్వహించబడు పౌర్ణమి గరుడ సేవ సమాజ సంక్షేమం కోసమేనని చెన్నకేశవస్వామి ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం, ఆలయ ఈవో వెంకటేశులు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం పౌర్ణమి గరుడసేవను వారు పూజలు నిర్వహించి ప్రారంభించారు. నాటి గరుడ సేవకు దాతలుగా శ్రీ అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పొరల్ల పుల్లయ్య వారి శిష్య బృందం వ్యవహరించారని తెలిపారు. అర్చకులు కొనేర ఆచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్లు స్వామివారిని వివిధ పూలలతో అలంకరించిన వైనం విశేషంగా ఆకట్టుకుంది. మంగళవాయిద్యాల నడుమ స్వామి వారిని దాతల నేతృత్వంలో పలువీధుల్లో ఊరేగించారు. ఆలయ చైర్మన్ దాతలను ఘనంగా సన్మానించారు. ఆలయ ఉపాధ్యక్షుడు కుండా చౌదయ్య పాల్గొన్నారు.

ఘనంగా వెంకటరమణాచార్య ఆరాధన

విశాలాంధ్ర-ధర్మవరం: పరమ పితా వెంకటరమణాచార్య గురువు 12వ ఆరాధన మహెూత్సవ వేడుకలు పరమ సంస్థానం పరమపిత వెంకటరమణా చార్య గురువు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు బ్రెడ్ పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, శంషాద్ బేగం హాజరైనారు. సంస్థాన వ్యవస్థాపకురాలు యోగి ముక్తేశ్వరి మాతాజీ, ద్వితీయ పీఠాధిపతి మోక్షి ముక్తేశ్వరి మాతాజీ ఆధ్వర్యంలో మూడవరోజు ఘనంగా జరిగాయి. మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మీ మాట్లాడుతూ వెంకటరమణాచార్య గురువు చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ అశోక్ కుమార్ కోశాధికారి రామాంజనేయులు ఆచారి ఉప కోశాధికారి మల్లికార్జున కోశాధికారి నాగభూషణ, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటర్‌గా నమోదు చేసుకోవాలి

వంద శాతం ఓటు హక్కును వినియోగించుకోవాలి : కలెక్టర్

విశాలాంధ్ర-పుట్టపర్తి: 18 ఏళ్లు బడిన అందరూ ఓటు హక్కు పొంది వంద శాతం ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పి.అరుణ్ బాబు పేర్కొన్నారు. గురువారం ఏనుములపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 14వ జాతీయ ఓట దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1950లో ఎన్నికల సంఘం ఏర్పాటు అయిందని, 2011 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం జనవరి 25 న జాతీయ ఓటర్ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. వంద శాతం ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కులం, మతం, డబ్బులు చూడకుండా వంద శాతం ఓట్లు వేసి అద్భుతమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవచ్చు అన్నారు. జిల్లాలో 13,91,628 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో పురుషులు 6,94,446, మహిళలు 6,97,119 మంది, ట్రాన్స్ జెండర్ 63 మంది ఉన్నారని, జిల్లాలో 1561 పోలింగ్ స్టేషన్లో ఉన్నాయి అర్బన్ పరిధిలో 367 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి, గ్రామీణ పరిధిలో 1194 పోలింగ్ స్టేషన్లో ఉన్నాయని తెలిపారు. చాలా ఏళ్లుగా ఓటు హక్కును వినియోగించుకుంటున్న సీనియర్ సిటిజన్స్ జె.నారాయణప్ప, పి.వెంకటరాముడు, కలెక్టర్, ఘనంగా సన్మానించారు. ఓటరుగా కొత్తగా నమోదైన యువ ఓటర్లకు అశోక్ నామాల, సాయి చందన ఎపిక్ కార్డులు అందజేశారు. ఓటరు జాబితాకు కృషిచేసిన బీఎల్వోలు, సూపర్వైజర్లు, వీఆర్వోలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ, స్వీప్ అధికారి శివ రంగ ప్రసాద్, తాహసిల్దార నవీన్ కుమార్, కలెక్టర్ కార్యాలయం ఎన్నికల అధికారి మైనావుద్దీన్, ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ నరసింహులు, సిపిఐ నాయకులు ఆంజనేయులు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ గంగాధర్, టీడీపీ మనోహర్, బిజెపి విజయ భాస్కర్‌రెడ్డి, సీపీఎం పి.గంగాధర్, వైసీపీ శ్రీనివాస్‌నాయక్ పాల్గొన్నారు.

వ్యవస్థలు మార్చుకునే వెలుగు చుక్క ఓటు

విశాలాంధ్ర-ధర్మవరం: వ్యవస్థనే మార్చుకునే వెలుగు చుక్క ఓటు హక్కు అని, ఓటును సద్వినియోగం చేసుకున్నప్పుడే మంచి పరిపాలన కలుగుతుందని ఆర్డీవో రమేష్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తెలిపారు. గురువారం ఓటర్ల దినోత్సవం సందర్భంగా వారు పట్టణంలోని సాయి నగర్లో గల శ్రీ సీతారామయ్య ఇంటర్ కళాశాల విద్యార్థులతో పాటు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ సాయి నగర్ నుండి కాలేజీ సర్కిల్ వరకు ఓటు నినాదాలతో మారుమోగుతూ మానవహారాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అనంతరం ఆర్డీవో మున్సిపల్ కమిషనర్లు మాట్లాడుతూ ఓటు హక్కు విలువ, వాటి ప్రయోజనాలు గూర్చి పలు విషయాలను విద్యార్థులకు తెలియజేశారు. ఓటు హక్కుతో మంచి సమాజాన్ని మంచి పరిపాలనను కొనసాగించుకునే అవకాశం ఉందని తెలిపారు. నేటి యువతీ యువకులు ఓటు హక్కు ప్రాధాన్యతపై వాటి ప్రయోజనాలపై కుటుంబ సభ్యులతో పాటు ప్రతి ఒక్కరికీ తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కుకు అర్హులని తెలిపారు. అర్హులైన ఓటర్లందరూ ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే ప్రజాస్వామ్యానికి నిజమైన పండుగ రోజు అని తెలిపారు. అనంతరం ఆర్డీవో కార్యాలయమును ఇద్దరు సిటిజన్లను వారు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డీఏవో కత్తి జున్ కుప్రా, టిపిఓ సాయి ప్రసాద్, శివ ప్రసాద్, ఎంపీడీవో సూపర్డెంట్ నబి రసూల్, శ్రీ సీతారామయ్య కళాశాల కర్రీస్పాండెంట్ సీతారామయ్య,తాసిల్దార్ సిబ్బంది, మున్సిపల్, సచివాలయ కార్యాలయ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

జాతీయ యోగకు ఎంపిక..

విశాలాంధ్ర-ధర్మవరం: శ్రీ సత్య సాయి జిల్లా నుంచి స్టేట్ యోగ కాంపిటీషన్లో ఎంపిక కావడంతోపాటు నేషనల్ యోగాకు కూడా ఎంపిక కావడం జరిగిందని జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షుడు గాజుల రమేష్ రెడ్డి, కార్యదర్శి సుబ్బారాయుడు, ఆర్గనైజర్ నరసింహులు తెలిపారు. గురువారం మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలో దిండిగల్లులో జరిగే కేల్ ఇండియా నేషనల్ యోగ కాంపిటీషన్ కార్యక్రమం ఈనెల 27, 28వ తేదీలలో జరుగుతుందని, జిల్లా నుంచి ముదిగుబ్బ గ్రావంలో నలుగురు బాలికలు, లేపాక్షి కస్తూరిబా స్కూలు నుంచి నలుగురు బాలికలు, కనగానపల్లి కస్తూరిబా స్కూల్, మోడల్ స్కూల్ నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఏడుగురు బాలికలు నేషనల్ స్థాయికి ఎంపికైన శుభ సందర్భంలో వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. భోజనపు ప్యాకెట్లను బిస్కెట్లను యోగా విద్యార్థులకు అందజేశారు.

రైలు కిందపడివ్యక్తి మృతి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని రైల్వేస్టేషన్ ఔటర్ నందు సోలాపూర్ అస్సాం ఎక్స్‌ప్రెస్ కింద బుధవారం రాత్రి మూడున్నర గంటల సమయంలో 45-50 సంవత్సరాల వయసు గల వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడని ధర్మవరం రైల్వే జీఆర్‌పి పోలీసులు తెలిపారు. మృతుడు స్కై బ్లూ రంగు ఫుల్ హాండ్స్ చొక్కా, బ్లూ కలర్ ఫుల్ డ్రాయర్, పింక్ అండ్ వైట్ కలర్ స్ట్రెట్ లైన్స్ ఉన్న లుంగీ ధరించి ఉన్నాడని తెలిపారు. రైల్వే జీఆర్‌పి ఎస్ఐ గోపి కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుని ఆచూకీ వివరాలు ఎవరికైనా తెలిసిన యెడల సెల్ నెంబర్ 9440627640కు గాని, 9440552808కు గాని, ల్యాండ్ ఫోన్ నెంబర్ 08559-226333 కు సమాచారం అందించాలని తెలిపారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-కొత్తచెరువు: రైతుల సంక్షేమమే వైసీపీ ప్రభుత్వం ధ్యేయమని పుట్టపర్తి ఎమ్మెల్యే డి శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ తెలిపారు. వైయస్సార్ విజయ సంకల్ప యాత్ర ఏడవ రోజు కొత్తచెరువు మండలంలోని చనరాశిపల్లికి చేరుకోవడంతో వైసిపి నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పాదయాత్ర ఎర్రబెల్లి, బండ్లపల్లి, అప్పలవానపల్లి, పోతులకుంట, మరుకుంటపల్లి, తలమర్లకు, చేరు కుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోనే 193 చెరువు లకు హంద్రీనీవా కాలువ ద్వారా నింపి రైతుల పంటలు సాగు చేసుకోవడానికి వదలడం జరుగుతుందన్నారు. ఇందుకు ప్రభుత్వం 860 కోట్లు మంజూరు చేసిందని, ఈ పనులు కూడా త్వరగా పూర్తి చేస్తామన్నారు. గతంలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీలకు, మతాలకు, కులాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించామన్నారు. మండలంలో 2 వేల మందికి ఇళ్ల పట్టాలు ఇల్లు మంజూరు చేశామన్నారు. సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. పుట్టపర్తిని జిల్లా కేంద్రం చేసి మన ప్రాంతం అభివృద్ధికి పాటుపడడం జరిగిందన్నారు. కావున రాబోయే ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జగన్ మోహన్ రెడ్డి, ఎంపీపీ గాయత్రి, రెడ్డప్పరెడ్డి, జెడ్పీటీసీ గంగాదేవి, సర్పంచులు గీతాబాయి, రత్నమ్మ, ప్రకాష్, వైసీపీ నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, నాగభూషణ్, నాగరాజు, సోమశేఖర్ రెడ్డి, వెంకట్రాముడు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

కలిసికట్టుగా జగన్మోహన్‌రెడ్డిని సీఎం చేద్దాం

ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల అహ్మద్.. వైసీపీలో చేరికలు

విశాలాంధ్ర-తనకల్లు: చీకటిమానపల్లి పడమటి వారి పల్లి ఏమే నాయక్ తండా తదితర గ్రామాల్లోని ప్రజలు, మహిళలు దాదాపు 50 మంది వైసిపి నాయకుడు బైకు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కదిరి వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ సమక్షంలో వైయస్సార్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మక్బూల్ అహ్మద్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ ఫలాలు అందించారని,,ఆ ఆనందం మీ కళ్ళల్లో ఇప్పుడు కనపడుతోందని ఇలాగే 2024 సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం చేసుకొని ముచ్చటగా మూడవసారి వైయస్సార్ పార్టీని కదిరిలో గెలిపించి కానుకగా అందిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఇసి సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు కొండ మల్లికార్జున, అశోక్ రెడ్డి, వజ్ర భాస్కర్ రెడ్డి, లింగాల లోకేశ్వర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

హెూరాహెూరీగా ఉమ్మడి జిల్లా బాస్కెట్‌బాల్ టోర్నీ పోటీలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ధర్మాంబా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ ట్రస్ట్ సౌజన్యంతో అండర్ 14 స్థాయిలో ఉమ్మడి జిల్లా స్థాయి బాస్కెట్బాల్ టోర్నమెంటులు హెూరా హెూరీగా జరుగుతున్నాయి. క్రీడలు ఈనెల 24 నుండి 26 వరకు జరుగుతాయి. ఈ సందర్భంగా ఆత్మీయ ట్రస్ట్ వైస్ చైర్మన్ శెట్టిపి సూర్య ప్రకాష్ రెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకొని, మ్యాచ్‌లను ప్రారంభించారు. అనంతరం ఆత్మీయ ట్రస్ట్ వైస్ చైర్మన్ సూర్య ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సమానంగా తీసుకుని రాణించాలని తెలిపారు. ప్రతి ఓటమి రేపటి గెలుపునకు సోపానం అవుతుందని తెలిపారు. కార్యదర్శి హిదాయత్తులా మాట్లాడుతూ మొదటి సెమీఫైనల్ బాలుర విభాగంలో అనంతపురం ఎస్ ఎస్ బి ఎన్ స్కూల్ జట్టు అనంతపురం ఎరా స్కూల్ జట్టు తలపడగా 37...35 కేవలం రెండు పాయింట్లతో ఎస్ఎస్బిఎన్ స్కూల్ ఫైనల్ కు చేరుకుందని తెలిపారు. రెండవ సెమీఫైనల్ లో బాలుర విభాగం, బాలికల విభాగం సెమీఫైనల్స్ 26వ తేదీ ఉదయం నిర్వహిస్తామని తెలిపారు. అదేవిధంగా సాయంత్రం బాలుర, బాలికల ఫైనల్స్ నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కోచ్ సంజయ్, అనంతపురం జిల్లా కోచులు నరేంద్ర, లతా, ఉమ్మడి జిల్లా క్రీడాకారులు పాల్గొన్నారు.

గోట్లూరులో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం..

విశాలాంధ్ర-ధర్మవరం: మండలంలోని గోట్లూరూ గ్రామంలో ధర్మవరం కే.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వారి ఆధ్వర్యంలో గ్రామాన్ని దత్తత తీసుకొని ప్రత్యేక శిబిరం నిర్వహించినట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ప్రభాకర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పంచాయతీ సర్పంచ్ పిట్ట నరసమ్మ హాజరైనారు. అనంతరం ప్రిన్సిపాల్‌తో పాటు సీనియర్ అధ్యాపకులు సెమీవుల్లా మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే సమాజ సేవ, సేవా దృక్పథం అలవర్చుకుంటూ, పరిసరాల పరిశుభ్రత, ఇతరులకు చేసే సేవ ఎనలేనిదని తెలిపారు మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలని పర్యావరణాన్ని కాపాడుతూ జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని ఎంపిక చేసుకోవాలని తెలిపారు. ఈ దత్తత కార్యక్రమం ఈనెల 25 నుంచి 31 వ తేదీ వరకు గ్రామములో నిర్వహిస్తామని తెలిపారు. ఓటర్ల దినోత్సవం సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తూ అవగాహన కార్యక్రమాలను కూడా చేపట్టారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తుకారాం ,అశోక్ కుమార్, సురేంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గోపాల్ నాయక్, అధ్యాపకులు భువనేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీని జయప్రదం చేయండి..

సంయుక్త కిశాన్ మోర్చా ట్రేడ్ యూనియన్లు.

విశాలాంధ్ర-ధర్మవరం: దేశవ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో ఈనెల 26వ తేదీన పుట్టపర్తిలో జరిగే బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం నాయకులు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని సిఐటీయూ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించిన తర్వాత మాట్లాడుతూ రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, పంటలకు నష్టపరిహారం చెల్లించాలని, రైతు రుణాలను మాఫీ చేయాలని, కేరళ ప్రభుత్వ తరహాలో విముక్తి చట్టాన్ని తీసుకొని రావాలని వారు తెలిపారు. 50 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి రైతుకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, రైతుల మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించ రాదని, డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు వెంటనే అమలు చేయాలని, పోలవరం ప్రాజెక్టు నిధులు కేటాయించాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం కోసం రెండు లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని, అదేవిధంగా 404 కార్మిక చట్టాలను వ్యతిరేకిస్తూ నాలుగు కార్మిక కోడ్లు రద్దు చేయాలని, కార్మికుల కనీస వేతనం రూ.20వేలు అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కావున రైతులు, కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున పుట్టపర్తికి శుక్రవారం ఉదయం 10 గంటలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి జే వి రమణ, మారుతి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దన్న, సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు ఆదినారాయణ, అయూబ్ కాన్, ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటనారాయణ, చేనేత జిల్లా నాయకులు వెంకటస్వామి పాల్గొన్నారు.

జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం

విశాలాంధ్ర-గోరంట్ల: స్థానిక ఎస్ పి విఏం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పెద్దరాసు భక్తవత్సలం అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ పిఓ రఘునాథరెడ్డి పర్యవేక్షణలో రాజీవ్ కాలనీలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం ప్రారంభ కార్యక్రమంను స్థానిక వార్డు మెంబెర్ అతావుల్లా, స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉషారాణి ముఖ్య అతిథులుగా కఆర్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రఘునాథరెడ్డి ప్రసంఘిస్తూ రాజీవ్ కాలనీలో 7 రోజుల పాటు పరిసరాల పరిశుభ్రత, అక్షరాస్యత ప్రాముఖ్యత, మొక్కలు నాటే కార్యక్రమం, సీజనల్ వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు, పర్యావరణ పరిరక్షణ, ఎయిడ్స్ నివారణపై అవగాహన మొదలగు కార్యక్రమాలపై ర్యాలీలు నిర్వహించి గ్రామంలోని ప్రజలతో మమేకమై చైతన్య పరుస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నాగరాజు, నిర్మల మరియు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

రాయలసీమ ద్రోహి జగన్ రెడ్డి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ ప్రాంతంలో పరిశ్రమ ఏర్పాటు చేసి అసలైన అభివృద్ధి వికేంద్రీకరణ తెలుగుదేశం హయంలో, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ఉన్నపుడే జరిగిందనీ జగన్‌రెడ్డి ఫేక్ హామీలతో యువత భవిష్య త్తును నాశనం చేస్తున్నాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ అన్నారు. యువతకు భవిష్యత్తు కావాలంటే మరల చంద్రబాబు నాయు డుని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గురువారం కియా పరిశ్రమ ఎదుట కార్యకర్తలతో కలిసి అభివృద్ధి తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిందని వివరిస్తూ కియా పరిశ్రమ వలన యువత ఉద్యోగ ఉపాధి అవకా శాలు.. ప్రభుత్వానికి రాబడి.. పెనుకొండ ప్రాంతం అభివృద్ధి గురించి వివరిం చారు ఆమె వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 26, జనవరి 2024

ఎన్ని కూటములు ఏకమై వచ్చినా ఫ్యాన్ గాలికి కొట్టుకుపోవాల్సిందే..

- మన జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి
-వెంకటరమణ పల్లి పంచాయతీలో చరణ్ రెడ్డి విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-గోరంట్ల: ఎన్ని కూటమీలు ఏకమై వచ్చినా ఫ్యాన్ గాలికి కొట్టుకు పోవాల్సిందేనని రాష్ట్ర మంత్రి ఉష శ్రీ చరణ్ భర్త చరణ్ రెడ్డి పేర్కొన్నారు, ఈ సందర్భంగా గురువారం మండలంలోని వెంకటరమణ పల్లి గ్రామపంచాయతీ లోని శెట్టిచిన్నంపల్లి, నల్లన్న పల్లి, వెంకటరమణ పల్లి, పెరుమాళ్ళపల్లి గ్రామాలలో ఆత్మీయ పలకరింపు కార్యక్రమంను రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి %ఢ% పెనుకొండ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కే.వి.ఉషాశ్రీచరణ్ భర్త శ్రీ చరణ్ రెడ్డి నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన అందిస్తున్న మన జగనన్న ప్రభుత్వంను ఆశీర్వదించండి అంటూ స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి ఆత్మీయ పలకరింపు కార్యక్రమంను చేపట్టారు, అలాగే గత తెలుగుదేశం పార్టీ హయాంలో జరగని అభివృద్ధి సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో ఎన్నో సంచలనాత్మక నిర్ణయాలతో అభివృద్ధి సంక్షేమమే రెండు కళ్ళుగా భావించి గ్రామ వార్డు సచివాల వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకు పాలన అందిస్తూ దేశంలోని ఆదర్శ ముఖ్యమంత్రిగా పాలన అందిస్తున్నారని తెలిపారు, గ్రామాలలో పర్యటిస్తూ గడపగడపకు వెళుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి అక్కా చెల్లి తమ్ముడు అంటూ కరపత్రాలను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, గ్రామాలలో ఏ సమస్య ఉన్న నేరుగా తమ దృష్టికి తీసుకు రావాలని వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుం దన్నారు, త్వరలో జరగబోయే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని,పెనుకొండ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఉషాశ్రీ చరణ్‌ను మీ ఇంటి ఆడబిడ్డగా భావించి ఒక్కసారి ఆశీర్వదిం చాలని కోరారు, గ్రామ గ్రామాన ఉషా శ్రీ చరణ్ రెడ్డికి గజమాలతో ఘనంగా సత్కరించి హారతులు పట్టారు, అలాగే పెరుమాళ్ళపల్లి గ్రామంలో సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఆపిల్ పండ్ల హారంతో ఘన స్వాగతం పలికారు,

పర్యావరణ విశిష్టతపై అవగాహన కార్యక్రమం...

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల కేంద్రంలో పీవీస్ పాఠశాలయందు, విద్యార్థులతో, పర్యావరణం వాటివిశిష్టత అన్నఅంశంపై ప్రముఖ పర్యావరణ వేత్త డాక్టర్ భాస్కర్ నాయుడు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులందరికీ ఎఫ్ఓ ఆర్ఇ ఎస్‌టిలో ఉన్న ప్రతి అక్షరానికి అర్థం తెలియజేస్తూ ఆహారం, ఆక్సిజన్, రేయిన్స్, ఎకో సిస్టం, సాయిల్ కన్జర్వేషన్, టెంపరేచర్ బ్యాలెన్స్, ఫారెస్ట్ అందజేస్తుంది కనుక ఇవి ఎంత ప్రాముఖ్యమైనవి అని తెలియజేస్తూ. వీటినితిరిగి ఇవ్వకపోతే జరిగే పరిణామాలగురించి విద్యార్థులకు పూర్తిస్థాయిలో వివరించడం జరిగింది. ఈ విషయాన్ని అర్థంచేసుకున్న విద్యార్థులు పర్యావరణాన్ని రక్షిస్తా మని ప్రతిజ్ఞచేశారు. విద్యార్థులు శక్తివంతంగా ఉండడం జ్ఞానవంతంగా ఉండడం సమాజంలో బాధ్యతగా ఎలా జీవించాలి అన్న విషయాలపై కొన్ని ప్రత్యేకమైన ఆసనాల ద్వారా అతీత శక్తులు పొందడం ఎలా అన్న అంశంపై ప్రాక్టికల్ గా విద్యార్థుల చేత చేయించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పి.వెంగమనాయుడు,ఎంఈఓ రమణప్ప,తదితర సిబ్బంది పాల్గొన్నారు.

గుమ్మయ్యగారి పల్లిలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ పిఓ ఆజాద్ పర్యవేక్షణలో గుమ్మయ్యగారి పల్లిలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం ప్రారంభ కార్యక్రమం స్థానిక ఏం పి టి సి వెంకటేష్ ముఖ్య అతిథిగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ ప్రసంఘిస్తూ గుమ్మయ్యగారి పల్లిలో 7 రోజుల పాటు జాతీయ సేవ పథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత, అక్షరాస్యత ప్రాముఖ్యత, మొక్కలు నాటే కార్యక్రమం, సీజనల్ వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు, పర్యావరణ పరిరక్షణ, ఎయిడ్స్ నివారణ పై అవగాహన మొదలగు కార్యక్రమాలపై ర్యాలీలు నిర్వహించి గ్రామంలోని ప్రజలతో మమేకమై చైతన్య పరిచే విధంగా కార్యక్రమాలను నిర్వహించాలని తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ వారు ప్రసంఘిస్తూ ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు క్రమశిక్షణ తో కార్యక్రమాలను నిర్వహించి సేవాభావాన్ని అలవర్చుకోవాలని తెలియజేసారు. కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరిసన్, ఉపాధ్యాయులు దామోదర్ రెడ్డి మరియు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

బైకు ర్యాలీని జయప్రదం చేయండి

విశాలాంధ్ర - హిందూపురం: రిపబ్లిక్ డే సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన మూడు నల్ల చట్టాలను వ్యతిరేకంగా, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, మోటర్లకు స్మార్ట్ మీటర్లు బిగించరాదని, డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని, పోలవరంకు నిధులు కేటాయించాలని, రైతులకు రుణమాఫీ అమలు చేయాలని, నాలుగు కార్మిక కోడులను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, తదితర డిమాండ్లను పరిష్కరించాలని, దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా, ట్రేడ్ యూనియన్ల పిలుపుమేరకు, రైతు సంఘాలు, కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో ప్రతి జిల్లా సెంటర్లలో ట్రాక్టర్ లేదా బైక్ ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చిన నేడు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించనున్నామని, కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వి.కాటమయ్య హాజరవుతారని, కావున రైతు సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్, మండల అధ్యక్ష కార్యదర్శులు, ముఖ్యులు బైకు ఉన్న ప్రతి లీడర్ మరో వ్యక్తిని తీసుకొని నేటి ఉదయం 9 గంటలకు జిల్లా సిపిఐ పార్టీ కార్యాలయం వద్దకు చేరుకోవాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కె.వి.పలనీ, జిల్లా కౌన్సిలింగ్ సభ్యుడు శ్రీనివాసులు ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వి.రమణ కోరారు.

సీనియర్ సిటిజనులకు సన్మానం

విశాలాంధ్ర-ఉరవకొండ: జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ఉరవకొండ తాసిల్దార్ కార్యాలయంలో గురు వారం తాసిల్దార్ శ్రీధర్ మూర్తి ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్లు మరియు రెవెన్యూ సిబ్బంది ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడడానికి నిర్భయంగా ప్రతి ఒక్కరు ఓటు వేయాల్సిన అవసరం ఉంది అనే అంశంపై ప్రతిజ్ఞ చేశారు.

వైసీపీ బలోపేతానికి కృషి చేద్దాం

విశాలాంధ్ర-గుడిబండ : వైసీపీ పార్టీ అబ్జర్వర్ పోతుల అశోక్ కుమార్ ఈర లక్కప్ప సమన్వయకర్త అధ్యక్షతన మడకశిర ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణంలో నియోజకవర్గ విస్తృత సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి గుడిబండ వైఎస్ఆర్ సీపీ నాయకులు జీవి శివకుమార్ ఆధ్వర్యంలో గుడిబండ నుంచి మడకశిర వరకు బైక్ ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ సమావేశంలో పార్టీ బలపేత చేయడానికి కృషి చేయాలని ప్రజా ప్రతినిధులకు వైసీపీ నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పలు సల హాలు సూచనలు కార్యకర్తలకు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జీవి శివకుమార్, మండల కన్వీనర్ యూఎన్ఆర్‌గౌడ్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

జాతీయ ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర-యాడికి: జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని ఎస్పీ డిగ్రీ కళాశాలలోని విద్యార్థుల చేత సీఐ నాగార్జున రెడ్డి, ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ఓటు పై అవగాహన కల్పిస్తూ ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సీఐ నాగార్జున రెడ్డి విద్యార్థులకు ఓటర్ల ప్రతిజ్ఞ సారాంశము తెలియజేస్తూ భారత పౌరులమయిన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామని మతం, జాతి, కులం, వర్గ, భాష లేదా ఎటువంటి ఒత్తిడుల ప్రభావం కాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో యాడికి సీఐ నాగార్జున రెడ్డి ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుడిబండలో..

విశాలాంధ్ర-గుడిబండ : మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో ఘనంగా అంతర్జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. తహశీల్దార్ మురళీకృష్ణ మాట్లా డుతూ 14వ అంతర్జాతీయ ఓటర్ల దినోత్సవం లో భాగంగా ప్రతి ఒక్క పౌరుడు ఓటు హక్కును నమోదు చేయించుకొని వినియో గించుకోవాలని అలాగే ప్రతి సంవత్సరం జనవరి 25న, మనం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నప్పుడు భారతదేశం ప్రజాస్వామ్యం యొక్క స్ఫూర్తిని పెంపొందించే సాధనంగా ... ఈరోజు పౌరులుగా మనం కలిగి ఉన్న అపారమైన శక్తిని-ఓటింగ్ అనే పవిత్రమైన చర్య ద్వారా మన దేశ విధిని రూపొందించే శక్తికి అంకితమైన ... తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మహబూబ్ పీరా, భూ సర్వే డిప్యూటీ తహశీల్దార్ రాం భూపాల్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహమ్మద్ బిలాల్, ఎలక్షన్ కమిటీ కంప్యూటర్ ఆపరేటర్ రామలింగప్ప, వీఆర్వోలు వీఆర్ఏలు పాల్గొన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం...

విశాలాంధ్ర-అమడగూరు: స్థానిక ఎస్ఈబి ఎస్ఐ, పోలీస్ సిబ్బంది మండల పరిధిలోని తలమర్ల పల్లి గ్రామ శివారులో గురువారం వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా రాబడిన సమాచారం మేరకు కర్ణాటక రాష్ట్రం నుంచి ఆంధ్రాకు అక్రమ మద్యాన్ని తరలించి ప్రజలకు అధిక ధరలకు విక్రయిస్తున్న తలమర్లపల్లి గ్రామ నివాసి బెడదకోట శంకరయ్య ను అదుపులోకి తీసి వద్ద నుంచి 80 టెట్రా మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని ముద్దాయిని రిమాండ్ నిమిత్తం కదిరి కోర్టుకు పంపడం తరలించడం జరిగిందని ఎస్ ఐ తెలిపారు.

బాధితుడికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని కొత్తూరుపల్లి గ్రామానికి చెందిన శివశంకర్ రెడ్డి గడ్డివాము గత రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు కాలిపోవడం జరిగింది విషయం తెలుసు కున్న తాడపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కుమారుడు కేతిరెడ్డి సాయి ప్రతాపరెడ్డి కొత్తూరుపల్లి గ్రామానికి వెళ్లి బాధిత రైతు శివశంకర్ రెడ్డిని పరామర్శించి ఆయనకు రూ.20 వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయ కుడు బాలరమేష్ బాబు, మాజీ జెడ్పీటీసీ వెంకటరామిరెడ్డి, బొంబాయి బ్రదర్ వెంకట్ నాయుడు, వేములపాడు సర్పంచ్ సాంబశివుడు, ఎంపీటీసీ ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఐగా బాధ్యతల స్వీకరణ...

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా యుగంధర్ గురు వారం సర్కిల్ కార్యాలయంలో బాధ్య తలను చేపట్టారు. ఆయనకు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. అవాం ఛనీయ సంఘటనలు జరుగకుండా శాంతిభద్రతల విషయం లో ఎవరైనా చట్టాని కట్టైన చర్యలు తీసుకుంటామని దొం గతనాలు ఇసుక అక్రమ రవాణా మట్కా వాటిపై ఉక్కు పాదం మోపుతామని ఆయన హెచ్చరించారు.

గణతంత్ర దినోత్సవం కోసం పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలి.. జేసీ

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ఈనెల 26వ తేదీన శుక్రవారం నిర్వహించే గణతంత్ర దినోత్సవం కోసం పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. గురువారం సాయంత్రం అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం కోసం అన్ని రకాల ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. స్టాల్స్, శకటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సీటింగ్ ఏర్పాట్లు, తాగునీటి సరఫరా, తదితర అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో వైకోమ్ నిదియా దేవి, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, అడిషనల్ ఎస్పీ హనుమంతు, ఆర్డీఓ జి.వెంకటేష్, డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా టూరిజం అధికారి నాగేశ్వర రెడ్డి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, తహసీల్దార్లు విజయలక్ష్మి, హరికుమార్, ఉషారాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులతో విస్తృత సమావేశం ..

విశాలాంధ్ర-గుడిబండ: శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కరికెర సుధాకర్ జిల్లా ఉపాధ్యక్షుడు బాలాజీ మనోహర్, ఏఐసీసీ సభ్యులు కేటీ శ్రీధర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ పీసీసీ అధ్యక్షుడు సాకే శైలజానాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూపురం పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గంలోని మండలాల లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు గా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో 28న పర్యటిస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు కేటీ శ్రీధర్, మడకశిర టౌన్ ప్రెసిడెంట్ బాబు ప్రసాద్, గౌడప్ప, లోకేష్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు వరదరాజులు, లోకేష్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, రామాంజినేయులు హిందూపురం పార్లమెంట్ పరిధిలోని మండల అధ్యక్షులు తదితర కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

చెక్కులను దగ్ధం చేసిన ట్రెజరీ అధికారులు..

విశాలాంధ్ర-కొత్తచెరువు: ప్రభుత్వం సిఎఫ్ఎంఎస్ ద్వారా బిల్లులను చెల్లిస్తున్నందున ట్రెజరీలో పేరుకొని పోయిన పాత చెక్కులను కొత్తచెరువు సబ్ ట్రెజరీ ఆవరణంలో తాహసిల్దార్ రామాంజనేయిరెడ్డి, ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు సబ్ ట్రెజరీ అధికారులు ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. సత్యసాయి జిల్లాలోని ఏడు ట్రెజరీల పరిధిలో 7011 చెక్కు బుక్కులను కాల్చివేశారు. జిల్లా అధికారి నాగమణి మాట్లాడుతూ ఈ చెక్కులు పనికి రాకుండా పోయినందున ప్రభుత్వ ఆదేశాల మేరకు వీటిని దగ్ధం చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సబ్ ట్రెజరీ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ ప్రారంభం

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణంలోని చెరువు రోడ్డు తోటగిరి, చెరువు గేరిలో గురువారం స్థానిక మిన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగంయూనిట్ 1ఆధ్వర్యంలో వారం రోజుల ప్రత్యేక శిబిరం ఘనంగా ప్రారంభమైంది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జివిఏసి కేశవరావ్, పురావస్తు ప్రదర్శన శాఖ ఉమ్మడి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రజిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పి.ఓ రంగనాయకులు, యశోదా రాణి, అధ్యాపకులు చెన్నారెడ్డి, శ్రీదేవి,హరి శ్రీనివాసులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా.వి.ఎన్ శాంతారావు పాల్గొన్నారు. వాలంటీర్లు వారం రోజుల పాటు తోటగిరి, చెరువుగేరి ప్రాంతా లలో వివిధ రకాల సేవా కార్యక్రమాలు, భోగసముద్రం చెరువు ప్రాంతంలో పాటు ప్రాచీన వారసత్వ కట్టడాల పరిరక్షణ సామాజిక అంశాలపై అవగాహన సదస్సులు కాలనీలో ర్యాలీలు డోర్ టు డోర్ సర్వే తదితర అంశాలపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవలో నిమగ్నం అవుతారని ప్రిన్సిపల్ తెలిపారు. అనంతరం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటు ప్రాధాన్యతను వివరిస్తూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో ప్రతిజ్ఞ చేయించారు. గవర్నమెంట్ హాస్పిటల్లోని సిబ్బందికి అన్నదానం చేసిన వాలంటీర్లను ప్రిన్సిపల్ అభినందించారు.

సర్వసభ్య సమావేశంలో తాగునీటిపై చర్చ

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలోని ఎం పీడీఓ కార్యాలయం లో గురువారం సర్వ సభ్య సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దీపల యం జాఫర్‌గౌడ్, రంగస్వామి, లక్ష్మీ నారాయణ మాట్లా డుతూ వేసవి కాలం సమీపిస్తుండటంతో గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కార్యక్రమం లో ఎంపీడీఓ రామారావు, ఈఓఆర్డీ నాగరాజు నాయక్, ఎంపీపీ రాధమ్మ, సింగిల్ విండో అధ్యక్షుడు చంద్రశేఖర్, ఎంపీటీసీలు రామచంద్ర, రాజన్న, వ్యవసాయ అధికారి వీరనరేష్ పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి..

విశాలాంధ్ర- ఉరవకొండ: అపరిష్కృతంగా ఉన్న పెన్షనర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ గురు వారం ఉరవకొండ తాసిల్దార్ కార్యాలయం ఎదుట పెన్షనర్లు ప్లే కార్డులు పట్టుకొని ఆందోళన నిర్వహించారు. పెన్షనర్ల యూనియన్ నాయకులు మాట్లాడుతూ 11వ పీఆర్సీ లో 2022 జనవరి ఒకటి నుంచి తగ్గించిన అడిషనల్ క్వాంటమ్ ను తిరిగి యథాస్థితిలో అంతకుముందు ఉన్నట్లుగా 70 సంవత్సరాలు నిండిన వారికి 10 శాతం 75 ఏళ్లు నిండిన వారికి 15% తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న డీఏ బకాయిలను విడుదల చేయాలని, 11వ పీఆర్సీ ఎరియర్స్ వెంటనే చెల్లించాలని, హెల్త్ కార్డు ద్వారా అన్ని వ్యాధులకు అన్ని గుర్తింపు పొందిన ఆసుపత్రిలో వైద్యం అందించాలని తహసీల్దార్ కు వినతిపత్రం అంద జేశారు. పెన్షనర్ల అసోసియేషన్ నాయకులు కృష్ణమూర్తి, గురుస్వామి, వెంకటస్వామి, తిమ్మన్నగోవిందప్ప, చెన్నకేశవులురంగారాజు పాల్గొన్నారు.

పామిడిలో అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర-పామిడి: పట్టణ పరిధిలోని భోగేశ్వర దేవాలయంలో మండలం దీక్ష చేయుచున్న శివ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనట్లు ఆలయ ప్రధాన అర్చకులు రామ స్వామి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో మాలదారులకు 41రోజులు మధ్యాహ్నం ఉచిత భోజన కార్యక్రమం పట్టా పుల్లయ్య ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టా పుల్లయ్య కుటుంబ సభ్యులు రత్నమ్మ, రాజేష్, శివ దీక్షాస్వాములు, నారాయణమూర్తి పాల్గొన్నారు.

చింతతోపులు ద్వారా పంచాయతీలకు ఆదాయం

విశాలాంధ్ర - అగళి : మండలంలోని ఇరిగేపల్లి రాగినింగనపల్లి మధూడి పంచాయతీ లోని చింతతోపులను గురువారం వేలం వేయగా చింతతోపుల ద్వారా పంచాయతీ లకు ఆదాయం సమకూరినా. ఇరిగేపల్లి సర్పంచ్ లక్ష్మమ్మ రంగరాజు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి రంగనాథ్ వేలం వేశారు. ఇరిగేపల్లి చింతతోపును రూ.45,000 గిరీష్ గౌడ్ వేలం పాడి దక్కించుకోగా నందరాజనపల్లి చింతతోపు ను రూ.22,500 ఈరగాప్ప వేలం పాడి దక్కించుకున్నాడు. అదేవిధంగా రాగినింగనపల్లి పంచాయతీ లోని రాగినింగనపల్లి, హనుమనపల్లి గ్రామాల్లోని చింతతోపు పులను వేలం వేయగా సర్పంచ్ నర్సమ్మ రంగప్ప ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ వేలం వేశారు. రాగినింగనపల్లి చింతతోపు ను ఇరిగేపల్లి గొల్లహట్టి గ్రామానికి చెందిన ఇడ్లి ఈరప్ప రూ.95,000 కు వేలం పాడగా హనుమనపల్లి చింతతోపును సైతం ఇడ్లి ఈరప్ప రూ.7,000కు చింతతోపును దక్కించుకొన్నారు. మధూడి గ్రామంలో సర్పంచ్ శివకుమార్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్ వేలం వేయగా మధూడి గ్రామానికి చెందిన బేకరీ రమేష్ వేలం పాట ద్వారా చింతతోపును దక్కించుకొన్నారు.

రా..కదలిరా విజయవంతం చేయండి

విశాలాంధ్ర- అనంతపురం రూరల్: టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 27న ఉరవకొండలో జరిగే రా కదలిరా బహిరంగ సభను అనంతపురం అర్బన్ ఇంచార్జ్ వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో విజయవంతం చేయాలని అనంతపురం మాజీ డిప్యూటీ మేయర్ సాకే గంపన్న, జిల్లా అధికారప్రతినిధి సరిపూటి రమణ పిలుపునిచ్చారు.. గురువారం అనంతపురం అర్బన్ టీడీపీ నాయకులు మాజీ డిప్యూటీ మేయర్ నివాసంలో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో నేతలు మాట్లాడుతూ అభివృద్ధి ప్రదాత ఆంధ్రుల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభ విషయంలో ... పెద్ద ఎత్తున సభను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.. అనంతపురం జిల్లాకు కియా పరిశ్రమ వచ్చి యువతకు ఉపాధి కల్పిస్తే,వైసీపీ పాలనలో ఉద్యోగాలు లేక గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని వారు పేర్కొన్నారు. అనంతను అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబు నాయుడు గారిదే... కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు రఘునాథ్ రెడ్డి, గంపన్న సరిపూటి రమణ, నగర అధ్యక్షుడు మారుతి కుమార్ గౌడ్, జిలాన్ భాష, పరమేష్, బెస్త ముక్తియార్, ... పాల్గొన్నారు.

ప్రమాద బాధితునికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-కదిరి: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన జనసేన నాయకుడు బ్లూ మూన్ పాఠశాల అధినేత మంచి శివ శంకర్ ఆర్థిక సహాయం అందజేశారు. అమడగూరు మండల జనసేన పార్టీ మండల కన్వీనర్ అంజినేయులు. రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలతో తిరుపతి రుయా హాస్పటల్లో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని అక్కడికి వెళ్లి పరామర్శించిన అనంతరం రూ.30 వేల ఆర్థిక సాయం. అందజేసి బాధితుడికి అన్ని విధాలుగా అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. జనసేన పార్టీ నాయకులకు కష్టం వస్తే వెంటనే ఏ సమయంలో అయినా తనను సంప్రదిస్తే తనవంతుగా సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, భైరవప్రసాద్, చిన్నపరెడ్డి, శంకర్ పాల్గొన్నారు.